ఏటూరునాగారం : కల్యాణలక్ష్మి లబ్ధిదారులతో మంత్రి సీతక్క

మహిళా సాధికారతకు వడ్డీ లేని రుణాలు

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

ఏటూరునాగారం/ ములుగు రూరల్/ వెంకటాపూర్, మార్చి 29 : మహిళా సాధికారిత కోసం రాష్ట్రంలో రూ.23వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందజేసినట్లు మం త్రి సీతక్క అన్నారు. ఏటూరునాగారం మండలకేంద్రంలోని గిరిజన భవన్‌లో దివ్యాంగులకు ఉపకరణాల పంపి ణీ చేశారు. అనంతరం ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్‌ను ప్రారంభించి అంబలి సేవించారు. 50 మందికి కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ములుగు మండలంలోని జగ్గన్నపేట, వెంకటాపూర్ మండలంలోని ఇంచెంచెరువుపల్లిలో నిర్మాణ్ ఆర్గనైజేషన్, ఓపెన్ టెక్స్ కార్పొరేషన్ సంస్థ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్లు మహేందర్‌జీ, సంపత్‌రావుతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఏడు గ్రామాలను నాలుగు నెలల క్రితం దత్తత తీసుకొని గ్రామ సభల్లో ప్రజల నిర్ణయించిన పనులను పూర్తి చేశారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో మంత్రి మాట్లాడారు. ఇంది రా మహిళా శక్తి క్యాంటిన్, ఇతరత్రా వ్యాపారాలు చేసుకుని మహిళలు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఏ టూరునాగారంలోని చైతన్య మండల సమాఖ్యకు రుణానికి సంబంధించి రూ.86 లక్షల వడ్డీ చెక్కు, నందిని పా దుపు సంఘానికి రూ.1.50 లక్షల విలువ చేసే చెక్కు ఇచ్చినట్లు చెప్పారు. కొండాయి వద్ద జంపన్నవాగుపై రూ.16కోట్లతో బ్రిడ్జి మంజూరు చేశామని, ఏటూరునాగారానికి బస్‌డిపో మంజూరు చేశామన్నారు. వచ్చే నెల టెం డర్లు పిలిచి పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. ములుగులో అధునాతనంగా బస్టాండ్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఏటూరునాగారం, ఉట్నూరులో కొత్తగా ఐటీడీఏ భవనాలు శిథిలావస్థకు చేరాయని, కొత్తగా భవనాలు నిర్మించేందుకు ప్రత్యేకంగా రూ.15 కోట్ల చొప్పున కేటాయించినట్లు చెప్పారు. దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు సహాయ ఉపకరణాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూ డెం, వాజేడు, వెంకటాపురం మండలాలకు చెందిన 297 మంది లబ్ధిదారులకు రూ. 40లక్షల విలువ చేసే చేతి కర్ర లు, ట్రై సైకిల్స్, హెల్మెట్లు, వినికిడి పరికరాలను పంపిణీ చేశారు. కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో మంత్రి మాట్లాడుతూ వచ్చిన డబ్బులతో చేసిన అప్పులు కట్టుకోవాలన్నారు. అనంతరం ఏటూరునాగారంలోని మసీదులో నిర్వహించిన ఇఫ్తార్ విందులో సీతక్క పాల్గొన్నారు. కార్యక్రమాల్లో కలెక్టర్ టీఎస్ దివాకర, ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా, ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, డీఆర్‌డీవో సంపత్‌రావు, దివ్యాంగుల శాఖ సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర, డీఎంసీ రమాదేవి, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ వీరభద్రం, ఏవో రాజ్‌కుమార్, మేనేజర్ శ్రీనివాస్, సీడీపీవో ప్రేమలత, అలింకో సంస్థ ప్రతినిధి సాయి, ఓపెన్ టెక్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, ఇంజనీరింగ్ సైట్ లీడర్ సైట్ సంగీత, యనమండ్ర, వ్యవస్థాపకులు, గ్లోబల్ సీఈవో నిర్మాణ్ ఆర్గనైజేషన్ మయూర్ పట్నాల పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేయాలి

బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కల్యాణ్‌నాయక్

వెంకటాపురం(నూగూరు), మార్చి 29 : వాజేడు, కన్నాయిగూడెం మండలాల్లో బాండ్ మక్కజొన్న సాగు చేసి పంట నష్టపోయిన రైతులకు న్యాయం జరిగే వరకు అండగా ఉండి పోరాడుతామని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఇస్లావత్ కల్యాణ్‌నాయక్ అన్నారు. శనివారం చిరుతపల్లి గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న మక్కజొన్న రైతు కుటుంబాలను ఆయన పరామర్శించారు. మక్కజొన్న పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.2లక్షల పరిహారం అందించాలని, చనిపోయిన రైతు కుటుంబాలకు రూ. 50లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

శ్రీ లక్ష్మిప్రసన్న రియల్ ఎస్టేట్స్

★రామన్నపేట: G+2, 3 బెడ్‌రూమ్స్, 2 సింగిల్ పోర్షన్స్, 2 సింగిల్ బెడ్ రూమ్స్, 204 గజాలు, 80 లక్షలు, G+1, 30 Lakhs, G+2, 2, 20, Co, G+1, 1.50 C 204, 65 Lakhs, 73.18 Lakhs, G+1, 84.45 Lakhs. Cell: 8096104080, 9292104080
NTW-336910

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

ఇండిపెండెంట్ ఇళ్లు అమ్మకం

★హన్మకొండ సమీపంలోని యాదవనగర్ పెట్రోల్ పంప్ రెడ్డిపురం ప్రాంతంలో సాయికృపా కాలనీలో రెండు కొత్త తూర్పు ముఖంగా187 గజాల ఇండిపెండెంట్ ఇళ్లు అమ్మకానికి ఉన్నాయి. Cont: VRN Developers & Builders-9700101918.
NTW-000

TOURS & TRAVELS

★16/04/25 అయోధ్య, కాశీ, నేపాల్, ముక్తినాథ్ యాత్ర & 09/05/25 సరస్వతీ పుష్కరాలు, చార్‌ధామ్ యాత్ర. రై+బ+భో+వ. భాగ్యలక్ష్మి టూర్స్. Ph: 9397617094.
NT-1899

WANTED HOSPITAL STAFF

jobs Apply Now!

★WANTED LAB-TECHNICIANS (Exp.) OT-TECHNICIANS, MEDICAL SHOP BOYS (Exp.) & Aayammas. Cont: Guardian Hospital, Mulugu 'x' Road, Warangal. 12 to 2 pm.
NTW-496

PLOT FOR SALE



★ఉగాది ఆఫర్: ఫ్రీ ప్లాట్ పొందండి. కేవలం 1,000/- రూపాయలతో 6 లక్షల 150 గజాలు ప్లాట్ పొందండి. బుకింగ్ అమౌంట్: 10,000/- EMI 30 నెలలు. Ph: 9392256585 / 7238916456.
NT-330921-All

★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఓయూ ఆడ బిడ్డలను వేధించిన నీచుడు ఎమ్మెల్సీ వెంకట్

టీబీజీకేఎస్ భూపాలపల్లి బ్రాంచ్ కమిటీ నాయకుడు నరేశ్‌నేత

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నరేశ్‌నేత

కృష్ణకాలనీ, మార్చి 29 : ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌ది ఉస్మానియా యూనివర్సిటీలో ఆడ బిడ్డలను వేధించిన నీచ చరిత్ర అని టీబీజీకేఎస్ భూపాలపల్లి బ్రాంచ్ కమిటీ సభ్యుడు దుర్గం నరేశ్ నేత అన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, భూపాలపల్లి బ్రాంచి ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య ఆదేశాల మేరకు భూపాలపల్లి బ్రాంచ్ కార్యాలయంలో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై ఎమ్మెల్సీ వెంకట్ చేసిన ఆరోపణలను ఖండిస్తున్నామన్నారు. శాసన మండలిలో వివిధ సమస్యలపై కవిత గలమెత్తితే సమాధానం చెప్పలేకనే అసత్య ఆరోపణలు చేస్తున్నాడన్నారు. వెంకట్ నువ్వు ఓయూలో చేసిన నీ నీచమైన చరిత్ర తమకు తెలుసన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు అక్కడ ఉన్న ఇండిపెండెంట్ కంటే తక్కువ ఓట్లు వచ్చింది నిజం కాదా అని ప్రశ్నించారు. నీలాంటి వ్యక్తి కవితను విమర్శించే హక్కులేదన్నారు. అసత్య ఆరోపణలు మానుకోకుంటే బట్టలూడదీసి భౌతిక దాడులకు దిగుతామని హెచ్చరించారు. సమావేశంలో బ్రాంచ్ కార్యదర్శి బసనపల్లి కుమార్, సాంబయ్య, బ్రాంచి నాయకులు వెంకట్రాజం, కిషన్, సరోత్తం, మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జి వంశీ, పిట్ కార్యదర్శులు మల్లారెడ్డి, బద్దెల వంశీ, ప్రవీణ్, హరికృష్ణ పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

కృష్ణకాలనీ, మార్చి 29 : మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం ఐడీవోసీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. డ్వాక్రా సభ్యులకు జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న స్థలంలో స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ విజయలక్ష్మితో కలిసి ఎమ్మెల్యే ఉత్తమ అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బందిని సన్మానించారు. కాగా, వేడుకల్లో సీడీపీవో మల్లీశ్వరికి ఇన్‌చార్జి డీడబ్ల్యూ వోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆమెకు అవగాహన లేకపోవడంతో ప్రోటోకాల్ పిలిచే బాధ్యతను సంక్షేమ శాఖలోని చైల్డ్ వెల్ఫేర్‌లో పనిచేస్తున్న సిబ్బందికి అప్పగించారు. ఆయన ఒకరి పేరు పిలిస్తే అంగన్‌వాడీ సిబ్బంది బొకేలు, ట్యాగులు మరొకరికిస్తూ గందరగోళ పరిస్థితి తీసుకొచ్చారు. అక్కడే ఉన్న అదనపు కలెక్టర్ అసహనం వ్యక్తం చేసి ప్రోటోకాల్ పిలిచే బాధ్యతను తీసుకున్నారు.

ముందస్తు ఉగాది సంబురాలు

మహదేవపూర్/ఏటూరునాగారం, మార్చి 29 : మహదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, ఏటూరునాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ముందస్తు ఉగాది సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మామిడి తోరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. షడ్రుచుల ఉగాది పచ్చడి తయారు చేసి ఆరగించారు. మహదేవపూర్‌లో తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ట్రైనీ ఎస్సై శశాంక్, కాంప్లెక్స్ హెచ్ఎం రాజిరెడ్డి, ఉపాధ్యాయుడు ప్రభాకర్‌రెడ్డి, ఏటూరునాగారంలో ప్రిన్సిపాల్ రేణుక, అధ్యాపకులు నవీన్, వెంకటయ్య, జ్యోతి, ఫాతిమా, సుమలత, రమేశ్, భావన, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిఫిషియల్ బోధన ప్రారంభం

కాటారం : మండలంలోని దేవరాంపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ఆధారిత విద్యా బోధన(ఏఐ)ను డీఈవో రాజేందర్ శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏఐని ఉపయోగించి విద్యార్థుల స్వీయ అభ్యసన జరిగేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల అభివృద్ధికి తగిన ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏసీజీ రవీందర్‌రెడ్డి, ఏఎంవో లక్ష్మణ్, ఎంఈవో శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏఐ ల్యాబ్ ప్రారంభం

ఏటూరునాగారం, మార్చి 29 : మండలంలోని రామన్నగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటలీజెన్స్ ల్యాబ్‌ను శనివారం ప్రారంభించారు. జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, ఎంఈవోలు మల్లయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హెచ్ఎం నటరాజ్, ఉపాధ్యాయులు విజయ్, ప్రవళిక, వెంకట్, కవితలు ఏఐ ద్వారా విద్యార్థులకు పాఠాలు బోధించారు.

మాట్లాడుతున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

మతసామరస్యానికి ప్రతీక రంజాన్

మంత్రి శ్రీధర్‌బాబు

మహదేవపూర్ (కాళేశ్వరం), మార్చి 29 : మతసామరస్యానికి ప్రతీక రంజాన్ అని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జామా మసీద్‌లో ప్రభుత్వం తరుపు న ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్‌రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, జామా మసీద్ అధ్యక్షుడు గయాస్ ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

రామప్ప ఒగరు కాలువకు మరోసారి బుంగ

20 రోజుల వ్యవధిలో రెండోసారి



ఒగరు కాలువకు పడిన బుంగ

వెంకటాపూర్, మార్చి 29 : రామప్ప సరస్సు ప్రధాన కాలువైన ఒగరు కాలువకు మరోసారి బుంగ పడింది. శనివారం సాయంత్రం తూముకు సమీపంలో బుంగ పడి నీరు వృథాగా పోవడంతో పంట పొలాలు నీట మునిగాయి. విషయం తెలుసుకున్న నీటిపారుదల శాఖ డీఈ రవీందర్, ఈఈ నారాయణ, ఏఈ జయంతి పరిశీలించి తూమును మూసివేయించారు. మరమ్మతు చేసి త్వరలో పంటలకు నీరందిస్తామని తెలిపారు. ఈ నెల 9న బుంగపడగా ఇసుక బస్తాలను నింపి తాత్కాలిక మరమ్మతు చేపట్టినా మరోసారి బుంగ పడింది. దీంతో పొట్టదశలో ఉన్న వరి పంట దెబ్బతినే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

రైతుల అభివృద్ధికి పీఏసీఎస్ కృషి

మహదేవపూర్, మార్చి 29 : రైతుల అభివృద్ధికి పీఏసీఎస్ నిరంతరం కృషి చేస్తున్నదని చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం పీఏసీఎస్ కార్యాలయ ఆవరణలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ద్వారా గత సంవత్సరం సాధించిన విజయాలు, ఈ ఏడాది చేపట్టాల్సిన అభివృద్ధిపై రైతులతో చర్చించారు. సంఘం ద్వారా ఎల్‌పీజీ డీలర్ షిప్, సూపర్ మార్కెట్ నిర్వహణ, ఇఫ్కో డీలర్ షిప్, ఎఫ్‌పీవో, జనరిక్ మెడికల్ షాపును ఏర్పాటు చేసేందుకు తీర్మాణం చేశారు. కార్యవర్గ సభ్యులు ఆకుతోట సుధాకర్, చీర్ల తిరుపతిరెడ్డి, దాసరి సమ్మయ్య, పంతంగి సుమన్, మాధవరావు , జూనియర్ ఇన్‌స్పెక్టర్ ఎల్లయ్య, ఏవో సుప్రజ్యోతి, మాజీ అధ్యక్షుడు ఎనమండ్ర వామన్‌రావు, మాజీ సర్పంచ్ కోట రాజబాబు, కట్కం అశోక్, అడప లక్ష్మీనారాయణ, కోట సమ్మయ్య, జాడి గట్టయ్య, సీఈవో కుమ్మరి రాజబాపు పాల్గొన్నారు.

బిల్ట్ భూములు అమ్మడం అన్యాయం

మాట్లాడుతున్న సీనియర్ కార్మికులు

మంగపేట, మార్చి 29 : కమలాపురం బిల్ట్ ఫ్యాక్టరీ ఉత్పత్తుల ద్వారా వచ్చిన లాభాలతో కొనుగోలు చేసిన రఘునాథపల్లి భూములను కార్మికుల వేతన సెటిల్‌మెంట్ జరుపకుండానే అమ్మడం అన్యాయమని పలువురు సీనియర్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం సాయంత్రం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫ్యాక్టరీలో సుమారు 35ఏళ్లపాటు వందలాది మంది కార్మికులు రేయింబవళ్లు పనిచేయగా వచ్చిన లాభాలతో రఘునాథపల్లి వద్ద 64ఎకరాల భూములు కొనుగోలు చేశారని తెలిపారు. వీటిని అమ్మడం అన్యాయమన్నారు. తమకు న్యాయబద్ధంగా రావాల్సిన వేతన సెటిల్‌మెంట్ సక్రమంగా జరుపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షాన అప్పటి హెచ్ఆర్ విభాగం డీజీఎం, తమను అన్యాయం చేసిన కార్మిక జేఏసీ నాయకులు, వీరికి సహకరించిన సంబంధిత జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్(జేసీఎల్)పై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని కార్మికులు హెచ్చరించారు. సమావేశంలో సీనియర్ కార్మికులు విజయరావు, ఆనందరావు, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన

మాట్లాడుతున్న మేకల మహేందర్

ములుగురూరల్, మార్చి 29 : ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ విద్యార్థులకు వి ద్యా హక్కు చట్టం గురించి వివరించారు. 6నుంచి 14యేళ్ల మధ్య వయస్సు గల పిల్లలకు విద్యను ప్రాథమిక హక్కుగా చేర్పించినట్లు తెలిపారు. అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో 25శాతం ఉచిత సీట్లను రిజర్వ్ చేయాలన్నారు. బాల్య వివాహ నిరోధక చట్టం, బాల కార్మికుల చట్టం, ఫోక్సో చట్టం, ఉచిత న్యాయం పొందే విధానాలపై అవగాహన కల్పించారు. హాస్టళ్లలో విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత పాటించాలని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్‌కుమార్, హాస్టల్ వార్డెన్ ఓదెమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

పెసా గ్రామ సభ రసాభాస

వెంకటాపురం (నూగూరు), మార్చి 29 : మండల పరిధిలోని రామచంద్రాపురం, యాకన్నగూడెం, రామన్నగూడెం, అబ్బాయిగూడెం, వీరభద్రవరం గ్రామాల్లో అధికారులు శనివారం పెసా గ్రామ సభలు నిర్వహించారు. రామచంద్రారం, యాకన్నగూడెం, రామన్నగూడెం గ్రామ సభలు ఇసుక నిర్వహణకు ఏకగ్రీవంగా ఆమోదించారు. వీరభద్రవరంలో గ్రామ సభ రసాబాసగా సాగింది. గ్రామంలో శ్రీ ఆంజనేయం, కనకదుర్గ, ముత్యాలమ్మ మూడు సొసైటీలు ఉన్నాయి. శ్రీ ఆంజనేయం సొసైటీకి మాత్రమే ఎల్జిబులిటీ ఉందని అధికారులు గ్రామ సభ నిర్వహిస్తుండగా కనకదుర్గ, ముత్యాలమ్మ సొసైటీ సభ్యులు తాము కూడా సభ్యులను పూర్తి స్థాయిలో తీసుకువస్తామని, మూడు రోజుల సమయం కావాలని అధికారులు ఉదయం గ్రామ సభను వాయిదా వేశారు. కాగా, మధ్యాహ్నం తిరిగి అధికారులు గ్రామ సభలు నిర్వహిస్తుండగా కనకదుర్గ సొసైటీ సభ్యులు, శ్రీఆంజనేయం సొసైటీ సభ్యుల మధ్య వాగ్వాదం జరిగి తోపులాటకు దారి తీసింది. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఇరు వర్గాల వారిని వారించారు. ఎల్జిబులిటీ ఉన్న సొసైటీ సభ్యులను గ్రామ సభలోకి అనుమతించడంతో మిగిలిన సొసైటీ వారు ఆందోళనకు దిగారు. పోలీసుల పహారా నడుమ అధికారులు గ్రామ సభలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, జీపీ కార్యదర్శులు, గ్రామస్తులు ఉన్నారు.

మామిడిగూడెం, చుంచుపల్లిలో పెసా గ్రామ సభలు

మంగపేట : మండలంలోని మల్లూరు పంచాయతీ పరిధి మామిడిగూడెం, చుంచుపల్లి గ్రామాల్లో శనివారం ఐటీడీఏ పెసా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్ ఆధ్వర్యంలో పెసా గ్రామ సభలు నిర్వహించారు. మామిడిగూడెంలో మొత్తం 268మంది గిరిజన సభ్యులుండగా, 130మంది పెసా గ్రామ సభలో సమ్మక్క సారలమ్మ సొసైటీకి ఇసుక క్వారీ నిర్వహణకు ఆమోదం తెలిపారు. అదే విధంగా చుంచుపల్లిలో మొత్తం 450 మంది ఉండగా, 201 మంది హాజరై చెంచులక్ష్మి సొసైటీకి ఇసుక క్వారీ నిర్వహణకు ఆమోదం తెలిపారు. గ్రామ సభలో తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో భద్రు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

గణపురం : మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్

కృష్ణకాలనీ/ చిట్యాల/ గణపురం/భూపాలపల్లి రూరల్/ మొగుళ్లపల్లి, మార్చి 29 : మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం ఐడీవోసీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. డ్వాక్రా సభ్యులకు జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న స్థలంలో స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ విజయలక్ష్మితో కలిసి ఎమ్మెల్యే ఉత్తమ అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బందిని సన్మానించారు. కాగా, వేడుకల్లో సీడీపీవో మల్లీశ్వరికి ఇన్‌చార్జి డీడబ్ల్యూ వోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆమెకు అవగాహన లేకపోవడంతో ప్రోటోకాల్ పిలిచే బాధ్యతను సంక్షేమ శాఖలోని చైల్డ్ వెల్ఫేర్‌లో పనిచేస్తున్న సిబ్బందికి అప్పగించారు. ఆయన ఒకరి పేరు పిలిస్తే అంగన్‌వాడీ సిబ్బంది బొకేలు, ట్యాగులు మరొకరికిస్తూ గందరగోళ పరిస్థితి తీసుకొచ్చారు. అక్కడే ఉన్న అదనపు కలెక్టర్ అసహనం వ్యక్తం చేసి ప్రోటోకాల్ పిలిచే బాధ్యతను తీసుకున్నారు. అలాగే చిట్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్ (సీసీపీఎల్) జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ట్రోఫీని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శనివారం సాయంత్రం ఆవిష్కరించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో 38 కల్యాణలక్ష్మి చెక్కులను అందజేసి, మండల కేంద్రంలోని మసీదు వద్ద ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలో నాయి బ్రాహ్మణుల రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి కార్పొరేట్ సెలూన్లు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చి దీక్ష విరమింపజేశారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం- 2025ను పురస్కరించుకుని శనివారం గణపురం పీఏసీఎస్‌లో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. సంఘంలో నూతనంగా ఏర్పాటు చేసిన కామన్ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించారు. కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ప్రజలకు 27 రకాల ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. జిల్లా సహకార అధికారి మాలోత్ వాల్యానాయక్, పీఏసీఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్‌యాదవ్, తహసీల్దార్ మధురకవి సత్యనారాయణస్వామి పాల్గొన్నారు. ఐడీవోసీ కార్యాలయంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఢిల్లీలో ఇటీవల జరిగిన జాతీయ స్థాయి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్‌లో పాల్గొన్న ఫిజికల్ డైరెక్టర్స్ విజయలక్ష్మి, సీహెచ్ ఆనంద్, జాతీయ స్థాయి సైక్లింగ్ కోచ్‌గా ఎంపికైన మమత, ఫిజికల్ డైరెక్టర్లను ఎమ్మెల్యే సన్మానించారు. జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు పాల్గొన్నారు.

లింగాల రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి

- తాగునీటి సమస్య పరిష్కరించాలి
- సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకట్‌రెడ్డి

అసంపూర్తిగా ఉన్న రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు, నాయకులు

తాడ్వాయి, మార్చి 29 : మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన లింగాల రోడ్డును వెంటనే పూర్తి చేయాలని సీపీఎం ములుగు జిల్లా కార్యవర్గ సభ్యుడు తుమ్మల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవిందరావుపేట మండలంలోని పస్రా నుంచి లింగాల వరకు 27కిలోమీటర్ల బీటీ రోడ్డును 20కిలో మీటర్ల మేర పూర్తి చేసి 7కిలోమీటర్ల రోడ్డును పూర్తి చేయకుండా నిలిపివేశారని అన్నారు. దీంతో వాహనదారులు ఏడాదిన్నర కాలంగా కంకర రోడ్డుపై ప్రమాదాల బారిన పడుతూ ప్రయాణం చేస్తున్నారని అన్నారు. కాంట్రాక్టర్‌ను ప్రశ్నిస్తే తనకు బిల్లులు రాకపోవడంతో రోడ్డు పనులు నిలిపివేశానని అంటున్నాడని తెలిపారు. ప్రభుత్వం స్పందించి కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించి రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయించి గిరిజన గ్రామాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే లింగాల గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నిరసనలో నాయకులు నాగేశ్వర్‌రావు, ప్రభాకర్, నారాయణ, ఉపేందర్, సారయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లా కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన కావేరి జ్యోతి

అభినందించిన కలెక్టర్ రాహుల్ శర్మ

బ్రాంజ్ మెడల్‌తో కావేరి జ్యోతి

భూపాలపల్లి రూరల్, మార్చి 29 : పారా ఒలింపిక్ త్రోబాల్ క్రీడలో కావేరి జ్యోతి అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి విజయం సాధించి రాష్ట్రానికి, దేశానికి గర్వకారణంగా నిలిచారని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. కంబోడియా దేశంలో జరుగుతున్న ఫస్ట్ ఏసియన్ పారా ఒలింపిక్ త్రో బాల్ పోటీలో పాల్గొని దేశానికి బ్రాంజ్ మెడల్ సాధించిన సందర్భంగా శనివారం ఆమెను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలిమెల కేంద్రానికి చెందిన జ్యోతి నిరుపేద దళిత దివ్యాంగురాలని, పారా ఒలింపిక్ త్రో బాల్ పోటీల్లో పాల్గొనడానికి ప్రభుత్వం తరపున సహకారాలు అందించాలని శ్రీధర్ బాబు సూచించారన్నారు. జ్యోతి కాంబోడియా దేశానికి వెళ్లడానికి ప్రయాణ, వసతి శిక్షణ ఖర్చులన్నీ ప్రభుత్వం ద్వారా ఇప్పించినట్లు చెప్పారు. త్రోబాల్ క్రీడలో జ్యోతి అత్యుత్తమ ప్రతిభ కనబర్చి విజయం సాధించిందన్నారు.

నియామక పత్రం అందజేస్తున్న వీసం భరత్‌రెడ్డి, అల్లం రవీందర్

కేటీఆర్ సేన మండల అధ్యక్షుడిగా తిరుపతి

చిట్యాల, మార్చి 29 : కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగాని మనోహర్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడిగా మురహరి తిరుపతి (ట్రిమ్స్)ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు వీసం భరత్‌రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు పిన్నింటి మణిదీప్‌రావు ప్రకటించారు. నియామకపత్రాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్‌తో కలిసి శనివారం వారు తిరుపతికి అందించారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేశ్, మాజీ జడ్పీటీసి గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి, ఏరుకొండ రాజేందర్, పెరుమాండ్ల రవీందర్, దూదిపాల తిరుపతిరెడ్డి, ఆరెపల్లి సమ్మయ్య, యూత్ నాయకుడు గుండు నగేశ్ పాల్గొన్నారు.

కాటారంలో మళ్లీ పెద్ద పులి సంచారం

కాటారం, మార్చి 29 : మండలంలోని అడవుల్లో పెద్దపులి మళ్లీ సంచరించినట్లు అటవీశాఖ అధికారులు అనవాళ్లు గుర్తించారు. కాటారం రేంజ్ పరిధిలోకి పెద్దపులి వచ్చినట్లు సమాచారం శనివారం మండలంలోని గుమ్మళ్లపల్లి, వీరాపూర్, ఒడిపిలవంచ, గూడూర్ సమీప అటవీ ప్రాంతంలో పలు చోట్ల పులి పాదముద్రల (పగ్ మార్క్స్)ను అధికారులు గుర్తించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, ఉపాధి హామీ సిబ్బంది, పశువుల కాపరులు, ఇతరులు అడవుల్లోకి వెళ్లవద్దని అధికారులు సూచించారు. కాగా, ఫిబ్రవరి 9న రాత్రి పులి నస్తూర్‌పల్లి అడవుల్లో కనిపించగా అప్పటి నుంచి అది కాటారం, మహదేవపూర్, భూపాలపల్లి రేంజ్‌ల పరిధిలోని అడవుల గుండా సంచరిస్తున్నది. దీంతో గత 50 రోజులుగా పులి ఆచూకీ కోసం అటవీశాఖ అధికారులు గాలిస్తున్నారు. పలు చోట్ల కెమెరా ట్రాప్‌లు సైతం అమర్చారు. 8-10బృందాలు పులి జాడ కోసం అడవుల్లో జల్లెడ పడుతున్నాయి. డిప్యూటీ ఎఫ్‌ఆర్వో సురేందర్, స్ట్రైకింగ్‌ఫోర్స్ సిబ్బంది ఉన్నారు.

నేడు పంచాంగ శ్రవణం

మహదేవపూర్ (కాళేశ్వరం),మార్చి 29 : కాళేశ్వరముక్తీశ్వర ఆలయంలో నేడు (ఆదివారం) ఉగాది పర్వదిన నేపథ్యంలో సాయంత్రం 5 గంటలకు పంచాంగ శ్రవణ నిర్వహించనున్నట్లు ఈవో మహేశ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భక్తులు, అధికారులు, ప్రజలు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఆర్ఎంపీకి బెదిరింపు

రూ. 20 వేలు వసూలు

తాడ్వాయి, మార్చి 29 : మండలంలోని మేడారంలో శుక్రవారం రాత్రి ఓ వ్యక్తి డ్రగ్స్ కంట్రోల్ అధికారినంటూ ఆర్ఎంపీని బెదిరించి డబ్బులు వసూలు చేశాడు. తెలిసిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా డ్రగ్స్ కంట్రోల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న మురళి శుక్రవారం రాత్రి కుటుంబ సభ్యులతో మేడారం అమ్మవార్ల దర్శనానికి వచ్చి ఓ ప్రైవేటు గదిని అద్దెకు తీసుకున్నాడు. దాని పక్కనే ఆర్ఎంపీ వైద్యశాల ఉండటంతో రాత్రి పది గంటల సమయంలో దానిని పరిశీలించిన మురళి నిబంధనలకు విరుద్ధంగా మందులు విక్రయిస్తున్నావని, కేసు నమో దు చేయిస్తానని బెదిరించాడు. దీంతో భయపడిన సదరు ఆర్ఎంపీ రూ. 20 వేలు ఇస్తానని ఒప్పందం కుదుర్చుకొని ఫోన్ పే ద్వారా పంపించాడు. ఈ విషయాన్ని బాధితుడు మరో ఆర్ఎంపీకి చెప్పడంతో అతడు మండలంలోని ఇద్దరు వ్యక్తులకు చెప్పాడు. వారు మురళి వద్దకు వచ్చి నువ్వు ఎవరివి? నీమీద ఫిర్యాదు చేస్తాం.. ఉద్యోగం ఊడగొడతాం అని బెదిరించారు. మురళి డ్రగ్స్ కంట్రోల్ కార్యాలయంలో పనిచేస్తున్నాడా? లేదా? అనే వివరాలను మరో వ్యక్తి ద్వారా తెలుసుకున్నారు. దీంతో భయపడిన మురళి ఆర్ఎంపీ వద్ద తీసుకున్న రూ. 20 వేలు వారికి ఇచ్చేసి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం.

తహసీల్దార్‌కు రేషన్ డీలర్ల వినతి

టేకుమట్ల, మార్చి 29 : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం తహసీల్దార్ విజయలక్ష్మికి రేషన్ డీలర్లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీలర్ల మండల అధ్యక్షురాలు తోట పద్మ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో వచ్చిన హామీ మేరకు డీలర్లకు కమిషన్ క్వింటాల్‌కు రూ.300, రూ.5 వేల గౌరవ వేతనం ఇవ్వాలన్నారు. గోదాం నుంచి రేషన్‌షాప్‌లకు వచ్చే బియ్యం బస్తాల్లో ఎటువంటి తరుగు లేకుండా గన్నీ సంచి బరువుతో షాప్‌లకు పంపిణీ చేయాలని కోరారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

తాడ్వాయి, మార్చి 29 : గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు మృతిచెందిన ఘటన మండలంలోని కొండపర్తి స్టేజీ వద్ద శనివారం రాత్రి జరిగింది. తెలిసిన వివరాల ప్రకారం.. గోవిందరావుపేట మండలంలోని మద్దిగూడెంకు చెందిన గొత్తికోయ వ్యక్తి మండలంలోని కొండపర్తి స్టేజీ వద్ద గల గూడెంలో బంధువుల ఇంటికి వచ్చాడు. తిరిగి స్వగ్రామానికి వెళ్లేందుకు రాత్రి జాతీయ రహదారిపైకి వచ్చాడు. రోడ్డు దాటుతున్న క్రమంలో పస్రా నుంచి ఏటూరునాగారం వైపునకు వెళ్తున్న వాహనం ఢీకొట్టడంతో అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. పూర్తి వివరాల తెలియాల్సి ఉంది.

ఈద్గాలో మౌలిక వసతులు కల్పించాలి

భూపాలపల్లి రూరల్, మార్చి 29 : రంజాన్ పండుగను పురస్కరించుకొని నమాజ్‌కు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. శనివారం పట్టణంలోని సీఆర్ నగర్ ఈద్గా ప్రాంగణాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈద్గా ప్రాంగణాన్ని వాటర్ టాంకర్ ద్వారా శుభ్రం చేయాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్, ఎన్విరాల్ మెంటల్ ఇంజినీర్ దేవేందర్, జామ మసీదు, అబ్బాసియా మసీద్ ఉపాధ్యక్షులు అబ్దుల్ హాఫీజ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు మొహ్మద్ ఇర్ఫాన్ ఉన్నారు.

నకిలీ విత్తనాల కంపెనీపై చర్యలు తీసుకోవాలి

మంగపేట, మార్చి 29 : ఏజెన్సీలో విచ్చలవిడిగా వ్యాపారాలు చేస్తూ రైతులను నిలువునా ముంచుతున్న నకిలీ విత్తన కంపెనీలు, సంబంధిత డీలర్లపై పీడీ, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, విజిలెన్స్ మానిటరింగ్ సభ్యుడు రాజమల్ల సుకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం మాట్లాడారు. ములుగు జిల్లా, వెంకటాపురం మండలంలో వెయ్యి ఎకరాలకు పైగా మక్కజొన్న విత్తనాలు వేసి నష్టపోయిన రైతులకు తగిన న్యాయం చేయాలన్నారు. నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇప్పించాలన్నారు. ఇలాంటి మోసాలు పునరావృతం కాకుండా వ్యవసాయ శాఖ తగిన చర్యలు చేపట్టాలన్నారు.